
పార్కు స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

పెద్ద పార్కును అభివృద్ధి చేస్తాం

● ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

మన్సూరాబాద్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ టీచర్స్‌కాలనీ ఫేజ్-1 నార్త్ పార్కులోని పెద్ద పార్కును అన్ని విధాలా అభివృద్ధి చేసి సుందరీకరిస్తామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. పార్కులో జరిగే అభివృద్ధి పనులను శుక్రవారం డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ దాదాపు ఆరువేల గజాల్లో ఉన్న పార్కు స్థలం అభివృద్ధిని గతంలో కొందరు పచ్చదనం పేరుతో అడ్డుకోగా కోర్టు కేసులో ఉండేదని, ప్రస్తుతం కాలనీవాసులకు అనుకూలంగా తీర్పురావడంతో అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. త్వరలోనే పార్కును సుందరీకరించి ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, కాలనీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, సామ బుచ్చిరెడ్డి తదితరులు ఉన్నారు.


మునగనూర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రంగారెడ్డి

మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

● ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే రంగారెడ్డి

హయత్‌నగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డు నంబర్ 1,8, 13, 15, 17, 19లో రూ. 2.64 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు శుక్రవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, తుర్కయంజాల్ మున్సిపాలిటి ఛైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి, వైస్ ఛైర్మన్ హరిత, కౌన్సిలర్లు వేముల స్వాతి అమరేందర్‌రెడ్డి, నక్క శివలింగంగౌడ్, కొశిక ఐలయ్య, మంగమ్మ, మర్రి మాధవి మహేందర్‌రెడ్డి, కుంట ఉదయశ్రీ గోపాల్‌రెడ్డి, సునీల్‌తో పాటు నాయకులు పాల్గొన్నారు.


పతకాలు సాధించిన మలక్‌పేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

సైదాబాద్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): పూణేలో నిర్వహించిన ఒకినావా మార్షల్ జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మలక్‌పేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు బంగారు, కాంస్య పతకాలు సాధించారు. ఈ పోటీల్లో బంగారు పతకాన్ని శార మాధురి, కాంస్య పతకాలను బస్వరాజు, వైష్ణవి సాధించారు. వీరికి కరాటే మాస్టర్లు పిల్లి శ్రీనివాస్, సాయి హనిష, సాయి శివానీ సారథ్యంలో శిక్షణ తీసుకున్నారు. విజేతలను ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, నిర్మల అభినందించారు.

బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్ట్

సైదాబాద్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): నేతల అక్రమ అరెస్టులకు నిరసనగా బీఆర్ఎస్ ఆందోళనలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో శుక్రవారం తెల్లవారుజామునుంచే ఆ పార్టీ నేతలను సైదాబాద్ పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. యాకుత్‌పురా నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి సామ సుందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ కొరుడు భూమేశ్వర్, డివిజన్ అధ్యక్షులు పగిల శ్రీనివాస్ రెడ్డి, మెట్టు భాస్కర్ రెడ్డి నర్సింగరావు, నేతలు కావేటి ధర్మరాజు. పొదిల శ్రీధర్, బాసిర్ల హరిలను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ముందస్తు అరెస్టులు చేయడం ప్రజాపాలన అనిపించుకోదని, ప్రభుత్వం పద్ధతి మార్చుకోవాలని సుందర్ రెడ్డి డిమాండ్ చేశారు.

రాష్ట్ర బంద్‌లో ఆటో కార్మికులు పాల్గొనొద్దు

మన్సూరాబాద్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): జేఏసీగా ఏర్పడి పదేళ్లుగా బీఆర్ఎస్ కనుసన్నల్లో పనిచేస్తూ కార్మిక సమస్యలపై నోరు మెదపని కొందరు నాయకులు ఆటో కార్మికులను రెచ్చగొట్టి కాంగ్రెస్ ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని, అలాంటి వారి మాటలు నమ్మకుండా వారు ఇచ్చిన రాష్ట్ర బంద్ పిలుపులో ఆటో కార్మికులు పాల్గొనొద్దని ఐఎన్‌టీయూసీ ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రవణ్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ పదేళ్లలో కానరాని ఆటో కార్మికుల సమస్యలు కేవలం సంవత్సర కాంగ్రెస్ పాలనలో కనబడ్డాయా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌కు వత్తాసు పలికే యూనియన్లు, జేఏసీల మాటలు నమ్మి మోసపోకుండా వారిచ్చే పిలుపునకు దూరంగా ఉండాలని ఉప్పల శ్రవణ్‌కుమార్ పిలుపునిచ్చారు.

కొత్త మలుపు తిరిగిన వ్యాపారి హత్య కేసు

● నలుగురు కలిసి చంపారు... ఒక్కరు లొంగిపోయారు
● పోలీసుల విచారణలో వెల్లడైన కొత్త విషయాలు

హయత్‌నగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): అప్పు ఇచ్చిన వ్యాపారిని హత మార్చిన కేసులో కొత్త కోణాలు వెలుగుచూస్తున్నాయి. వ్యాపారిని నలుగురు కలిసి హత్య చేసి ఒక్కడే వచ్చి లొంగిపోయినట్లు తెలుస్తుంది. వడ్డీ వ్యాపారి వేధింపులతో విసిగిపోయిన నలుగురు కలిసి పథకం ప్రకారం ఈ హత్య చేసినట్లు తెలుస్తుంది. నలుగురిలో ఒకరు వ్యాపారికి దూరం బంధువు వరుసకు (బావమర్ది) అవుతారు. సదరు వ్యక్తికి చెందిన ఓ వ్యాపార సముదాయాన్ని మృతుడు కాశీరావు అప్పు కిందకు రాయించుకున్నట్లు సమాచారం. వ్యాపారిని హత్య చేసిన తరువాత శేఖర్‌గౌడ్ ఒక్కరే వచ్చి హయత్‌నగర్ పోలీసులకు లొంగిపోయాడు. అందరు అదే నిజమని భావించారు. శేఖర్‌గౌడ్‌తో పాటు గదిలో ఉండే శంకర్, సాయిలను పోలీసులు అదుపులోకి తీసుకొని తమదైన రీతిలో విచారించగా అసలు నిజం బయట పడినట్లు తెలుస్తుంది. హయత్‌నగర్ బొమ్మలగుడి వద్ద గల సాయి ఫుడ్ కోర్టును కూడా కాశీరావే పెట్టుబడి పెట్టి నడిపిస్తున్నట్లు తెలుస్తుంది. అందులోనే శంకర్, సాయిలు పని చేస్తున్నారు. మంగళవారం ఉదయం కారులో సదరు వ్యాపారి బంధువు ఇంటికి వచ్చినట్లు స్థానికులు గుర్తించారు. నలుగురు పైన ఉండగానే కాశీరావు అక్కడికి వెళ్లి ఉంటాడు. దీంతో వడ్డీ కోసం వేధించే కాశీరావును హత మార్చాలని నిర్ణయించుకుని హత్య చేసినట్లు తెలుస్తుంది. బలంగా ఉన్న కాశీరావును ఒక్క శేఖర్‌గౌడ్ హత్య చేశాడంటే నమ్మలేక పోయారు పోలీసులు. ముగ్గురు వ్యక్తులు పట్టుకోగా శేఖర్‌గౌడ్ సర్జికల్ బ్లేడుతో దాడి చేసి ఉంటాడని తెలుస్తుంది. పోస్టుమార్టం రిపోర్టులో సైతం బ్లేడు కాశీరావు గొంతులో ఇరుకుని ఉండడంతో డాక్టర్లు తొలగించారు. బలంగా గొంతు కోయడం వల్లనే తుప్పు పట్టిన బ్లేడు గొంతులో ఇరుకుని ఉంటుంది. పోలీస్టుమార్టం రిపోర్టు ఆధారంగానే గదిలో ఉండే మరో ఇద్దరిపైన పోలీసులకు అనుమానం కలిగింది. హత్యలో కాశీరావు బంధువు ఉంటాడని ఎవరు ఊహించలేక పోయారు. కాశీరావు చనిపోయిన తరువాత శేఖర్‌గౌడ్‌ను పోలీసులకు లొంగిపోమ్మని చెప్పిన ముగ్గురు పారిపోయారు. బయట ఉండి అన్ని తాము చూసుకుంటామని చెప్పి శేఖర్‌గౌడ్ లొంగిపోయాలా చేశారు. ఆ తరువాత పోలీసులు విచారణలో భాగంగా శేఖర్‌గౌడ్‌తో పాటు గదిలో ఉండే శంకర్, సాయిలను తీసుకుని వచ్చి విచారిస్తే అసలు విషయం బయట పడినట్లు తెలుస్తుంది.


సింగరేణి కాలనీ చౌరస్తాలో నివాళులర్పిస్తున్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొట్ల శ్రీనివాస్


సైదాబాద్‌లో నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణారెడ్డి


డీఎస్‌నగర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమల వేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ జంగం శ్వేతారెడ్డి


నివాళులర్పిస్తున్న సైదాబాద్ ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్, మదన్‌బాబు తదితరులు

అంబేడ్కర్‌కు ఘన నివాళి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతిని ఎల్బీనగర్, మహేశ్వరం, మలక్‌పేట్ నియోజక వర్గాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం ఆయన చేసిన సేవలను పలువురు గుర్తు చేయడంతో పాటు అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

-జోన్‌బృందం, ఆంధ్రజ్యోతి


అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మలక్‌పేట మాల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ముప్పిడి బల్వంత్ తదితరులు


అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న చిట్టిపాక ప్రభాకర్ మాదిగ తదితరులు


జీఎస్ఐ సంస్థలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఉద్యోగులు


లింగోజీగూడలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు తిలక్‌రావు తదితరులు


నివాళులర్పిస్తున్న మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్, బీఆర్ఎస్ సీనియర్ నేత కొప్పుల విఠల్ రెడ్డి


ఆర్ఎన్ఆర్ కాలనీలో అంబేడ్కర్ విగ్రహాని నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

ట్రాఫిక్ నిబంధనలు పాటిద్దాం

రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం

● టీటీఐ ఇన్‌స్పెక్టర్ అర్జున్

కొత్తపేట, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ నిబంధనలు పాటిద్దాం రోడ్డు ప్రమాదాలను నివారిద్దామని రాచకొండ ట్రాఫిక్ ట్రైయినింగ్ ఇనిస్టిట్యూట్ (టీటీఐ) ఇన్‌స్పెక్టర్ అర్జున్ అన్నారు. శుక్రవారం ఎల్‌బీనగర్‌లోని ఓ ప్రైవేటు స్కూల్ నుంచి 42 మంది విద్యార్థులు ఎల్‌బీనగర్ ట్రాఫిక్ కాంప్లెక్స్‌లోని రాచకొండ పిల్లల ట్రాఫిక్ శిక్షణ పార్కును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలాపూర్, ఎల్‌బీనగర్, కొత్తపేట మారుతీనగర్ ప్రాంతాల విద్యాసంస్థల్లో టీటీఐ సిబ్బంది ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని పేర్కొన్నారు. 12 కార్యక్రమాల్లో 511 మంది విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలను పరిచయం చేశారన్నారు.

కళాశాలల్లో చదివే విద్యార్థులు నిబంధనలను పాటించడంతో పాటు ఇతరులకు పరిచయం చేయాలని కోరారు. అవగాహన అనంతరం లెక్చర్ హాల్‌లో యానిమేషన్ చిత్రాలు, రైమ్స్, వీడియో క్లిప్స్ ప్రదర్శించారు. హెల్మెట్ వాడకాన్ని పిల్లలకు గుర్తు చేశారు. వాహనాన్ని నడిపే వేళ జాగ్రత్తలను వివరిస్తూ ట్రాఫిక్ నిబంధనల ప్రాధాన్యతనూ సిమ్యులేటర్ ఆధారంగా పరిచయం చేశారు. ఆ తర్వాత నిబంధనలపై విద్యార్థులకు ప్రశ్నలు అడిగారు. కార్యక్రమంలో టీటీఐ విశ్రాంత ఇన్‌స్పెక్టర్ అమరవర్ధన్‌రెడ్డి, ఏఎస్ఐ సోమ్‌నాథ్, సేఫ్టీ ట్రైయినర్ ప్రవీణ్, సిబ్బంది రమేష్ తదితరులు పాల్గొన్నారు.


అవగాహన అనంతరం ట్రాఫిక్ నిబంధనలపై ప్రశ్నలు అడుగుతున్న టీటీఐ ఇన్‌స్పెక్టర్ అర్జున్


ప్రసంగిస్తున్న టీపీసీసీ ప్రచార కమిటీ కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

● ఉప్పల శ్రీనివాస్ గుప్తా

మన్సూరాబాద్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు కేవలం విద్యలోనే కాకుండా క్రీడారంగాల్లోనూ రాణించి తమ విద్యాసంస్థలకు, తల్లిదండ్రులకు మంచి పేరుప్రఖ్యాతలు తీసుకురావాలని టీపీసీసీ ప్రచార కమిటీ కో-కన్వీనర్, ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. నాగోల్ డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ పోటీలకు సిద్ధమయ్యేందుకు కబడ్డీ కోర్టు మాట్స్ పోటీలను ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన నాగోల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తాము అన్ని విధాలా సహకరిస్తామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీదేవి, నాగోల్ ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి మేకల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభను చాటేందుకు టెక్‌ఫెస్ట్‌లు దోహదం

● ఎన్ఐటీ డైరెక్టర్ ఎన్‌వీ రమణాచారి

అబ్దుల్లాపూర్‌మెట్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): అబ్దుల్లాపూర్‌మెట్ మండలం గుంతపల్లిలోని అవంతి, అవంతి సైంటిఫిక్ రీసెర్చ్ కళాశాలలో శుక్రవారం టెక్‌ఫెస్ట్ ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్ఐటీ రాయపూర్, ఎన్ఐటీ ఏపీ డైరెక్టర్ డాక్టర్ ఎన్‌వీ రమణరావు, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ పురుషోత్తం హాజరయ్యారు. కళాశాల చైర్మన్ అవంతి శ్రీనివాస్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఫెస్ట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టెక్‌ఫెస్ట్‌లు విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను చాటుకునేందుకు దోహదపడుతాయన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు.

కార్యక్రమంలో డీఆర్‌డీఎల్ సైంటిస్ట్ అశ్వీన్‌కుమార్, హైదరాబాద్ మేనేజ్‌మెంట్ సెక్రెటరీ కవితారాజేష్, విజయవీర, సైంటిస్ట్ వీరబ్రహ్మం, అవంతి గ్రూప్స్ జనరల్ సెక్రెటరీ ప్రియాంక, డైరెక్టర్ జయప్రద, ప్రిన్సిపల్ రాంచంద్రారెడ్డి, ఉమామహేశ్వరరావు, క్యాంపస్ ఇన్‌చార్జి బోసు, పీఆర్‌వో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులు తయారుచేసిన నమూనాలను పరిశీలిస్తున్న ఎన్‌వీ రమణరావు, ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ పురుషోత్తం

మార్కెట్ కమిటీ చైర్మన్‌ను కలిసిన యూత్ కాంగ్రెస్ నేతలు

అబ్దుల్లాపూర్‌మెట్, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిచిన అసెంబ్లీ, మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధానకార్యదర్శులు శుక్రవారం గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మదుసూధన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన నేతలను మదుసూధన్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో నాతి ప్రదీప్‌గౌడ్, భానుప్రకాష్‌యాదవ్, ప్రణీత్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

బ్రెయిన్ డెడ్ అయిన మహిళ

● అవయవాలు దానం చేసిన కుటుంబ సభ్యులు


విజిత (ఫైల్)

మన్సూరాబాద్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ అయిన ఓ మహిళ కుటుంబ సభ్యులు ఆమె అవయవాలు దానం చేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే.. వనస్థలిపురానికి చెందిన విజిత(55) గురువారం కొత్తపేట చౌరస్తా వద్ద రోడ్డు దాటే క్రమంలో లైసెన్స్‌లేకుండా రాష్ డ్రైవింగ్ చేస్తూ పల్సర్ బైక్‌పై వస్తున్న యువకుడు ఢీ కొట్టాడు. తీవ్ర గాయాలతో చికిత్స నిమిత్తం ఎల్బీనగర్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అక్కడి వైద్యులు ఆమె బ్రెయిన్ డెడ్ అయినట్లు నిర్ధారించారు. దీంతో అవయవదానం చేసేందుకు ఆమె భర్త ఇంద్రకంటి సుధాకర్‌రెడ్డి అంగీకరించడంతో ఆస్పత్రి వైద్యులు జీవన్ దాన్ ట్రస్ట్‌కు సమాచారం ఇవ్వగా వారు విజిత నుంచి కళ్లు, కాలేయం, గుండె, కిడ్నీలు సేకరించారు. నలుగురికి కొత్త జీవితాన్నిచ్చేందుకు అవయవాలు దానం చేసేందుకు అంగీకరించిన విజిత కుటుంబ సభ్యులను పలువురు అభినందించారు. కాగా ఆమె అంత్యక్రియలు వారి స్వగ్రామమైన చిన్నఅరిశర్లపల్లిలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

నల్లమందు విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): రాజస్థాన్ నుంచి నల్లమందు (ఓపియం) తెచ్చి నగరంలో విక్రయిస్తున్న వ్యక్తిని మహేశ్వరం ఎస్‌ఓటీ, ఉప్పల్ పోలీసులు కలిసి అరెస్ట్ చేశారు. రాజస్థాన్ పాలి జిల్లాకు చెందిన బదార్ రామ్ అలియాస్ బహదూర్ గుర్జార్ అలియాస్ బాదర్ గుర్జర్ (32) టైలరింగ్ చేసేవాడు. అతడు బతుకుదెరువు కోసం 2014లో నగరానికి వచ్చాడు. పలు ప్రాంతాల్లో టైలరింగ్ పనులు చేశాడు. వస్తున్న ఆదాయం కుటుంబ అవసరాలకు సరిపోకపోవడంతో రెండు నెలల క్రితం స్వగ్రామానికి వెళ్లాడు. నగరంలో డ్రగ్స్‌కు డిమాండ్ ఉన్న సంగతి గుర్తించిన బదర్ రామ్ రాజస్థాన్ నుంచి నల్లమందు (ఓపీయం) కొని, నగరంలో విక్రయించాలని పథకం వేశాడు. తనకు పరిచయమున్న లక్ష్మణ్ మాలిక్ అనే వ్యక్తి నుంచి రూ.50 వేలకు కిలో నల్లమందు కొనుగోలు చేశాడు. నగరానికి వచ్చి ఉప్పల్ గణేష్‌నగర్ కాలనీలో ఉంటూ అవసరమున్న వారికి 10 గ్రాముల నల్లమందు రూ.400 చొప్పున విక్రయిస్తున్నాడు. ఇతడి దందాపై సమాచారమందుకున్న మహేశ్వరం ఎస్‌ఓటీ, ఉప్పల్ పోలీసులు ఇతడి ఇంటిపై దాడి చేశారు. అతడి వద్ద నుంచి కిలో నల్లమందు. హోండా యాక్టీవా, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.


నిందితుడి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న నల్లమందు


ప్రభుత్వ పాఠశాలకు వంట పాత్రలను అందజేస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

ప్రభుత్వ పాఠశాలకు వంటపాత్రల వితరణ

అబ్దుల్లాపూర్‌మెట్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): అబ్దుల్లాపూర్‌మెట్ మండలం మజీద్‌పూర్ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసేందుకు అవసమైనా వంట పాత్రలను రోటరీ క్లబ్ ప్రతినిధులు శుక్రవారం అందజేశారు. వంట పాత్రలతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే అవసరమైనా పాత్రలను అందించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రోటరీ క్లబ్ తోడ్పాటు అందిస్తుందని ప్రతినిధులు తెలిపారు. పదవ తరగతిలో 10 జీపీఏ సాధించిన, ఫస్ట్, సెకండ్, థర్డ్ వచ్చిన విద్యార్థులకు నగదు ప్రోత్సహం అందిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు పరాక్ష, జనరల్ సెక్రటరీ విజయసారధి, అనిత్‌కొత్త, హెచ్ఎం విజయభాస్కర్‌రెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

ఈసీఐఎల్ నుంచి ఎల్‌బీనగర్‌కు ఆర్టీసీ పికప్ బస్సులు

● దూర ప్రయాణికులకు నూతన సేవలు ప్రారంభం

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): తొలిసారిగా ఈసీఐఎల్ నుంచి ఎల్‌బీనగర్ వరకు సరికొత్తగా ఆర్టీసీ ప్రయాణికుల కోసం ఆర్టీసీ పికప్ బస్సుల సదుపాయం ప్రారంభించింది. ఆన్‌లైన్‌లో ఆర్టీసీ టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికుల కోసం ప్రత్యేకంగా ఈసీఐఎల్ నుంచి ఎల్‌బీనగర్ మధ్యలో ఉన్న ప్రాంతాల నుంచి విజయవాడ, విశాఖపట్నం, కాకినాడ, తిరపతి, ఒంగోలు, కందుకూరు రూట్లో వెళ్లే ప్రయాణికుల కోసం టీఎస్‌ఆర్టీసీ శుక్రవారం పికప్ బస్సుల సదుపాయం ప్రవేశ పెట్టింది. ఈసీఐఎల్ నుంచి కాప్రా మున్సిపల్ కాంప్లెక్స్ మౌలాలి హెచ్‌బీ కాలనీ, మల్లాపూర్ బస్టాప్, హెచ్‌ఎంటీనగర్, నాచారం బస్టాప్, హబ్సిగూడ, ఉప్పల్ మెట్రో స్టేషన్, నాగోల్- సుప్రజ ఆస్పత్రి, ఎల్‌బీనగర్ ఎల్‌పీటీ మార్కెట్ వరకు పికప్ బస్సు సదుపాయం అందుబాటులో ఉంటుందని అధికారులు తెలిపారు. విజయవాడ, విశాఖపట్నం, ఒంగోలు, తిరుపతి, కాకినాడ, నెల్లూరు, కందుకూరుకు ఆర్టీసీ సూపర్‌లగ్జరీ, ఏసీ స్లీపర్, నాన్‌ఏసీ స్లీపర్, రాజధానిడీలక్స్ బస్సుల్లో వెళ్లే ప్రయాణికులు ఈ బస్సుల సేవలు ఉపయోగించుకోవచ్చన్నారు.

భవిష్యత్‌లో పికప్ బస్సుల స్థానంలో పికప్ వ్యాన్లు అందుబాటులోకి తీసుకువచ్చి గ్రేటర్‌వ్యాప్తంగా ఈ తరహా సేవలు విస్తరించే దిశగా ఆర్టీసీ ప్రణాళికలు రూపొందిస్తుంది. ప్రయాణికులు ముందస్తు రిజర్వేషన్ల కోసం టీజీఎస్ ఆర్టీసీ బస్ వెబ్‌సైట్‌లో కానీ, సమీప ఏ.టి.బి.ఏజెంట్ల వద్ద, ఎంజీబీఎస్, జేబీఎస్, దిల్‌సుఖ్‌నగర్ బస్ స్టేషన్లలో బుక్ చేసుకోవచ్చన్నారు. ఇతర వివరాలకు 04069440000, 04023450033 నెంబర్లలో సంప్రదించవచ్చన్నారు.


ఈసీఐఎల్ నుంచి ఎల్‌బీనగర్‌కు పికప్ బస్ సేవలు ప్రారంభించిన ఆర్టీసీ అధికారులు

కాంగ్రెస్ గ్యారెంటీల గారడీ..

● కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలపై బీజేపీ చార్జిషీట్

చాదర్‌ఘాట్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలపై ప్రజలను చైతన్యపరచాలని ముసారాంబాగ్, సైదాబాద్ కార్పొరేటర్లు బొక్క భాగ్యలక్ష్మీరెడ్డి, కొత్తకాపు అరుణరెడ్డిలు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలపై బీజేపీ చార్జిషీట్ సందర్భంగా మలక్‌పేట సలీంనగర్‌లో శుక్రవారం నిర్వహించిన సభలో వారు విమర్శించారు. కాంగ్రెస్ గ్యారంటీలను అమలు చేయకుండా కాలయాపనతో ఏడాది కాలాన్ని మాటలతో వెళ్లదీసిందని విమర్శించారు.

ఎల్బీనగర్ ఏసీపీకి పరామర్శ

మన్సూరాబాద్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో కామినేని ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్యని టీపీసీసీ ప్రచారకమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ శుక్రవారం పరామర్శించి ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని గురించి వైద్యులతో చర్చించి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అనంతరం ఏసీపీ కుటుంబ సభ్యులతో మాట్లాడిన మధుయాష్కీ వారికి ధైర్యం చెప్పారు.